జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 28 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

## ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకం అవనతం



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సిఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్

మిగతా 2లో...






# ఇసుక మార్గం...

# ఇష్టారాజ్యం..

2లో..

వార్డు కౌన్సిలర్లు, కీలక నాయకుల కనుసన్నల్లో అక్రమ రవాణా

పోలీసుల సహకారంతోనే మాఫియా రెచ్చిపోతోందనే ఆరోపణలు

ట్రాక్టర్లను సమీకరించి దందా

రాత్రివేళ జోరుగా రవాణా

◆ లక్ష్మీదేవిపల్లి, ప్రజాజ్యోతి

ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. ఇసుక అక్రమ వ్యాపారం నలుగురు నాయకులు ఆరు ట్రాక్టర్లుగా సాగిపోతోంది. కొందరు అధికారులు, కాంట్రాక్టర్ల మిలాఖత్తో ఇసుక దందా కొత్తపుంతలు తొక్కుతోంది. తెల్లవారింది మొదలు రాత్రి పొద్దుపోయే వరకు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా అవుతోంది. దీన్ని నియంత్రించాల్సిన కొందరు అధికారులు కళ్లు మూసుకోవడంతో వేల టన్నుల ఇసుక పక్కదారి పడుతోంది. దోచుకునే వారికి దోచుకున్నంత అన్న చందంగా.. కళ్లముందే అక్రమ దందా సాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టార్గెట్ కోసం మొక్కుబడిగా కేసులు పెట్టి అధికారులు 'మమ' అనిపిస్తున్నారు. ఫలితంగా లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి కొత్తగూడెం, పెనుబల్లి లో అక్రమార్కులకు ఇసుక కాసులు కురిపిస్తోంది. నియోజకవర్గం లో ఇసుక అక్రమ దందాపై ఈ వారం ప్రజాజ్యోతి ఫోకస్..



## గిరిజన సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియాలి

– పర్యాటకరంగంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు

– కలెక్టర్ జితేష్ ని పాటిల్

**భద్రాచలం, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలిసేలా ఏర్పాట్లు ఉండాలని... అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అభివృద్ధి చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం సాయంత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలు, గోదావరి నదీ ప్రాంతంలో స్టాల్స్ ఏర్పాట్ల ప్రదేశాలను ఆయన పరిశీలించి. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9, 10 తేదీల్లో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా జరిగే తెప్పోత్సవం, వైకుంఠద్వారదర్శనానికి భక్తులు అధికంగా వస్తుంటారని, గోదావరిలో విహారయాత్ర చేసేలా తెప్పలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మత్స్యకారులకు శిక్షణ ఇచ్చి తక్కువ ధరలో భక్తులు విహరించేలా చూడాలని

మిగతా 2లో...

## విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ సమీక్ష

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి):**



సింగరేణి ప్రధాన కార్యాలయము, కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారము సింగరేణి సంస్థ విజిలెన్స్ అధికారులతో విజిలెన్స్ డిపార్ట్మెంట్ కార్యకలాపాలపై సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐ ఆర్ ఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భముగా సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరామ్ విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ సింగరేణి లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంస్థకు వెన్నుముక అని, సంస్థ ఆస్తులను పరిరక్షించటం లో, అవినీతి అక్రమాలు అరికట్టడంలో సంస్థ నిధులు ధుర్వినియోగం కాకుండా చూడటం లో ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు. అవినీతిని అరికట్టడం లో ఎటువంటి సవాళ్ళు ఎదురైన ధైర్యముగా ముందుకు వెళ్లాలని దీనికొరకు యజమాన్యం పూర్తి సహకారం ఉంటుంది అని తెలిపారు. మాయమాటలు చెప్పి మెడికల్ బోర్డ్ లో అన్ ఫిట్ చేయిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఇటువంటి దందా లో

మిగతా 2లో...

## జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి పరచడమే లక్ష్యం

- ములుగు అటవీ ప్రాంతం బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు గ్రామస్థులను పంపించిన కలెక్టర్

- అంతకు ముందు హైదరాబాద్ లోని వీ లీవ్ ఇన్ బాంబు సైన్, ఐకీయ సందర్శన

- కేరళ రాష్ట్రం వయానాడ్ జిల్లాలోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం సందర్శన



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని ప్రత్యేకమైన పర్యటక ప్రాంతాలు, ఇక్కడ గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేసి పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా

మిగతా 2లో...

## ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకం ఆవనతం

(మొదటి పేజీ తరువాయి...)

మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు.

## గిరిజన సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియాలి.



(మొదటి పేజీ తరువాయి...)

ఇరిగేషన్ ఏఈ వెంకటేష్ను ఆదేశించారు. అలాగే రాత్రి. సమయంలో భక్తులు బస చేసేందుకు హట్ (గుడిసె)లు చూపరులకు అందంగా ఉండేలా ముస్తాబు చేయాలని ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు క్యాంపెయింగ్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రధానంగా 9వ తేదీ నుంచి టూరిస్టులకు అందుబాటులో ఉండేలా ఐటీడీఏలో మ్యూజియంను సందర్శించి రాత్రి క్యాంపియింగ్లో బస చేస్తారని, 10న కిన్నెరసాని బొజ్జిగుప్ప గ్రామంలో దర్శనీయస్థలాలు చూసిన తర్వాత 11న బెండాలపాడులో వెదురుకర్రలతో తయారుచేసిన సామాన్లు అక్కడున్న పరిసరాలు చూసి టూరిస్టులు వారి స్వగ్రామాలకు వెళ్లేలా చూడాలన్నారు. టూరిస్టులకు ప్రత్యేకించి శుభ్రతకు సంబంధించి కిట్ప్యాగులు సరసమైన ధరలకు అందించాలని, కరకట్ట వద్ద ఏర్పాటు చేసే స్టాట్స్లో గిరిజన వంటకాలు, తృణధాన్యాలకు సంబంధించిన ఆహారపదార్థాలు, కల్చరల్ ప్రోగ్రామ్స్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. విద్యుత్ దీపాల అలంకరణ స్టాల్సు తప్పనిసరిగా ఉండాలని, ఈ ఏర్పాట్లన్నీ కవ తేదీనాటికి పూర్తిచేయాలన్నారు. క్యాంపెయిన్కు వచ్చే బూరిస్టులు, భక్తులకు తెలిసేలా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదరరావు, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వరరావు, ఏపీఎంవో రమణయ్య, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి ఐకేపీ ఏపీఎం జగదీష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

పాల్గొనేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ చేపట్టవలసిన పలు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం (ఈ&ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, విజిలెన్స్ అధికారులు డి.వీరయ్య, జి,రామ చందర్, పి వి ఎస్ శాస్త్రి, కే.రామకృష్ణ, బి.సమ్మయ్య, ఎండి.హాషిం పాషా పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు


*ములకలపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:*

పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం కేసు నమోదైంది. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేముకుంట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను, అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి పేకముక్కలు, ఒక సెల్ ఫోన్, మూడువేల రూపాయల ను స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇసుక మార్గం... ఇష్టారాజ్యం..!

*లక్ష్మీదేవిపల్లి /డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):*

భూగర్భజలాలు అడుగంటిన సందర్భంలో జలవనరులను సంరక్షించుకోవాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా వాగులను ఇసుక మాఫియా చెరబడుతోంది. అడ్డగోలుగా తవ్వకాలు చేస్తూ వాగులను ధ్వంసం చేస్తోంది. పోలీసు యంత్రాంగం,ఛోటా లీడర్ల కనుసన్నల్లో 5 ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. దీన్ని అడ్డుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు రాజకీయనేతల ఒత్తిళ్లకు లొంగి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొత్తగూడెం మీదుగా ప్రవహించే మొర్రెడి వాగును చెరబట్టిన ఇసుకమాఫియా గాజులరాం బస్తీ పరిసర ప్రాంతాల నుంచి నిత్యం 5 పైగా ట్రాక్టర్లతో ఇసుకను పరిసర గ్రామాలకు అక్రమంగా తరలిస్తోంది. ఎలాంటి అనుమతులు లేకుండా సాగే ఈ దందాని అడ్డుకోవాల్సిన అధికారయంత్రాంగం వారికి సహకరిస్తోందని వాగు పరిసర ప్రాంతాల రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కొన్ని వార్డుల కీలక నాయకులు,కౌన్సిలర్లు,పోలీసుల కనుసన్నల్లో ఇండియన్ గ్యాస్ గోడౌన్ పక్క నుండి ప్రవహిస్తున్న మొర్రెడి వాగును ఇసుక మాఫియా లూటీ చేస్తోంది.



మండలంలో నీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా పట్టణం తో పాటు పరిసర గ్రామాలకు రవాణా చేస్తున్నారు. మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుముతులు లేకున్నా యథేచ్ఛగా ఇసుక రవాణా సాగుతోంది. లక్ష్మీదేవిపల్లి మండలం, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాం బస్తీ లో ఆ వార్డు కౌన్సిలర్లు ట్రాక్టర్లను సమీకరించి ఇసుక రవాణా చేస్తున్న వారికి పూర్తిగా సహకరిస్తున్నట్టు వినికిడి.

### రోజుకో కోడ్

ప్రతి రోజూ రాత్రివేళల్లో ఇసుక దందా కొనసాగుతోంది. సిండికేట్ లో ఉన్న ట్రాక్టర్లను మార్గమధ్యలో పోలీసులు పట్టుకోకుండా రోజుకో కోడ్ నువిని యోగిస్తున్నారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఎక్కడైనా వాహనాలు ఆపితే, ఈ కోడ్ నువారికి చెబితే ట్రాక్టర్లను వదిలేస్తున్నారు. ఎలాంటి ఆటంకాల్లేకుండా ట్రాక్టర్లలో ఇసుక రవాణాకు అనుమతిస్తున్నందున ఒక్కో ట్రాక్టర్ యజమాని నెలకు వేలల్లో చెల్లిస్తున్నారని, అందులో పోలీసులకు, ఇతర శాఖల అధికారులకు వాటాలు అందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఆ వార్డులో కీలకమైన ఇద్దరు కౌన్సిలర్లు, నాయకులు పోలీస్ శాఖలో ఈ దందాను నియంత్రించాల్సిన అధికారితో పాటు, రెవెన్యూ కార్యాలయంలో తిష్ఠవేసిన మరో ఉద్యోగితో కలిసి దీన్ని నిర్వహిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం ప్రాంతం నుంచే నిత్యం సుమారు 1,000 క్యూబిక్ మీటర్లకు పైగా ఇసుక అక్రమంగా తరలిపోతుందిని తెలుస్తుంది. ఇటు మైనింగ్ శాఖకుగానీ, అటు రెవెన్యూశాఖకు గానీ, గ్రామపంచాయతీకి గానీ ఎలాంటి ఆదాయం రాకపోగా, అడ్డగోలు తవ్వకాలతో వాగులో నీటిచెమ్మలేకుండా పోతోంది. వాగు పరిసరాల్లోని బోరుబావులు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. అటు లక్ష్మీదేవిపల్లి, మున్సిపాలిటీలోని గాజులరాం బస్తి, పాత కొత్తగూడెం, మెయిన్ హాస్పిటల్ మీదుగా రహదారిలో నిత్యం రాత్రివేళ భారీగా ఇసుకట్రాక్టర్లు ఎలాంటి అనుమతుల్లేకుండా వెళ్తున్నా పోలీసులుగానీ, ఇతర శాఖల అధికారులు గానీ పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఈ అక్రమదందాకు సహకరిస్తున్న పోలీసులను కట్టడి చేసేందుకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, సంబంధిత అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, మైనింగ్, రెవెన్యూశాఖలు ఈ దందాను నిరోధించేందుకు కార్యాచరణ అమలు చేయాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం కేంద్రం గా సాగుతున్న ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వకపోయినా ఇసుక అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారని తెలుస్తోంది.

# జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి పరచడమే లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలో భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న గిరిజన మ్యూజియం, గోదావరి ఘాట్ వద్ద రివర్ సైడ్ క్యాంపెనింగ్, బుజ్జి గుప్ప గిరిజన గృహాల సందర్శన, బెండలంపాడు, తుమ్మలచెరువు మరియు పూబెల్లి లో పర్యాటక రంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్న నేపథ్యంలో అధికారులకు, ఆయా గ్రామ సభ్యులకు పర్యాటక రంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, అవలంబించాల్సిన పద్ధతులు పై మరింత అవగాహన పెంపొందించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో తయారయ్యే ప్రత్యేక వస్తువులు, తయ్యారి పద్ధతులు మరియు వంటకాలు తయారీలో అవలంబించే పద్ధతులు తెలుసుకొని తద్వారా జిల్లాలో ఆ పద్ధతులు ఉపయోగించి జిల్లా ప్రత్యేకమైన వంటకాలను మరింత నాణ్యత మరియు రుచిగా పర్యాటకులకు అందించేదుకు వీలుగా జిల్లా నుండి కొంతమంది సభ్యులను వివిధ ప్రాంతాలకు పంపడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం బొజ్జిగుప్ప, బెండలంపాడు, భద్రాచలం మరియు పూబెల్లి గ్రామ సభ్యులు మరియు సిబ్బంది తో కూడిన 25 సభ్యుల బృందాన్ని ములుగు జిల్లాలోని పసర అటవీ ప్రాంతంలో ఉన్నా బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా అక్కడ ఉన్నటువంటి గుడారాలు, సహజ సిద్ధంగా కర్రలతో ఏర్పాటు చేసిన పందిళ్లు, మంచెలు మరియు క్రీడా మైదానాలను బృంద సభ్యులు పరిశీలించారు. సభ్యులు తమ గ్రామాల్లో కూడా ఇటువంటి ఏర్పాటు చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచటానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

### - హైదరాబాద్ పర్యటన

దీనిలో భాగంగా బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి ముగ్గురు, నాయకపోడు కోయపుడ్ క్రాఫ్ట్ నుండి ఇద్దరు, బెండాలంపాడు బాంబు క్లస్టర్ నుండి ఒకరి తో కలిసిన బృందాన్ని అక్టోబర్ నెలలో హైదరాబాద్ తీసుకువెళ్లి అక్కడ చౌటుప్పల్ లో వి లివ్ ఇన్ బాంబు నైన్ ను సందర్శించి అక్కడ వెదురుతో చేసిన వివిధ రకాల వస్తువులు, కళాకృతులు, వెదురు ఇల్లు మరియు ఫర్నిచర్ ను పరిశీలించి, వాటిని తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాన్ని మరియు ఉపయోగించే పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ లోని రాయలసీమ రుచులు హోటల్లో తాళి ఆహారం ఎలా ఉంటుందో తెలియజేయడం కొరకు బృందం సభ్యులు తీసుకుని వెళ్లి తాళి ఎన్ని రకాల ఆహార పదార్థాలు ఉంటాయి, వాటిని ఇటువంటి పాత్రల్లో ఇవ్వడం జరుగుతుంది, దాని యొక్క రేటు, తయారీకి ఉపయోగించే పదార్థాలు మరియు హోటల్కు వచ్చిన వారికి ఇచ్చే ఆతిథ్యం తదితర అంశాలను సభ్యులకు తెలియజేశారు. తదుపరి సభ్యులను ఐ కీయ తీసుకువెళ్లి అక్కడ గిరిజనులు చేయగలిగే ఫర్నిచర్, లైటింగ్ లాంప్స్ మరియు చేతికళా వృత్తుల ను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా కొత్తగా ఫర్నిచర్ చెయ్యవచో వాటికి ఎటువంటి ఫినిషింగ్ ఇవ్వవోచు మరియు వాటికీ రేటు ఎలా నిర్ణయించాలి, వస్తువులకు మార్కెటింగ్ ఎలా కల్పించాలి అన్న విషయాల గురించి సభ్యులు తెలుసుకున్నారు. కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లా లోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం పరిశీలనకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భద్రాచలం ఐటిడిఏ టిడిఎం మరియు పెండాలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి 11 మందితో కూడిన సభ్యుల బృందంను తీసుకెళ్లడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులకు అధునాతన వెదురు తో తయారయ్యే కళాకృతుల తయారీ విధానం, వివిధ రకాల వెదురు, వాటిని కట్ చేసే విధానం, కళాకృతుల తయారీ విధానం, ట్రీట్మెంట్, వివిధ రకాల వెదురు ఉత్పత్తులు, ప్రొడక్షన్ ఫినిషింగ్ మరియు మార్కెటింగ్ విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత.. కోరం కనకయ్య నివాళి





**టేకులపల్లి, డిసెంబర్27, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. శుక్రవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ స్వర్గీయులైనందున ఘనంగా వారి చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, సమాచార హక్కు చట్టం వంటి కీలక సంస్కరణలకు పునాది వేశారు. విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఒకరు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన సేవ,ఆయన రాజకీయం జీవితం,వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి.ఆయన మృతి దేశానికి తీరని లోటు.భరతమాత ముద్దుబిడ్డల్లో ఒకరైన మన్మోహను మనస్ఫూర్తిగా నిజమైన నివాళులర్పిస్తున్నాను అని కోరం కనకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల అధ్యక్షులు దేవానాయక్ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యా నాయక్, పోశాలు,బండ్ల శ్రీను, లక్ష్మయ్య, సంజయ్, సర్దార్, శివ, ఉండేటి ప్రసాద్, భాణోత్ రవి,బద్రు, చందర్ సింగ్ నాగేశ్వరరావు, నరసయ్య, వెంకన్న, కృష్ణార్జున రావు, హనుమంతు,శివాజీ, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి






**ఇల్లందు, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:**

దేశ ప్రధానిగా డా. మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక మంత్రి,ప్రధానిగా డా.మన్మోహన్‌సింగ్ దేశానికి ఎంతో సేవ చేశాడని పేర్కొన్నారు. 1991లో మన్మోహన్‌సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయని తెలిపారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి భీజం వేశారని పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శి జాఫర్, ఆరేం కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జీవి. భద్రం, సుదర్శన్ కోరి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మహబూబ్, మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూయ, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీలు మాయం కృష్ణప్రసాద్, పూనెం సురేందర్, నాయకులు నందకిషోర్, ఉల్లింగ సతీష్, గడిపల్లి స్వరూప, జానీ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ చారిత్రాత్మకమైంది

### తోటమల్ల బాలయోగి, నెహ్రూ కప్ వ్యవస్థాపకులు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి )**

భద్రాచలంలో ప్రతి ఏటా నిర్వహించే నెహ్రూ కప్ చారిత్రాత్మకమైందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి వ్యాఖ్యానించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెహ్రూ కప్ మూడు దశాబ్దాలుగా ఏజెన్సీలో సుందర స్వప్నంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక భారత దేశంలోనే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి పేరు మీదుగా 29 సంవత్సరాల పాటు టోర్నమెంట్ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఇందుకు కారణం భద్రాచలం క్రికెట్ ప్రేమికులే అన్నారు. నెహ్రు కప్ నిర్వహణ ద్వారా ఎంతోమంది యువతి, యువకులు తమ క్రి కెట్ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపా రు. ప్రస్తుతం భారత మహిళ అండర్ 19 జట్టులో ఆడుతున్న గొంగడి త్రిష కూడా నెహ్రూ కప్ నుంచి స్ఫూర్తి పొందిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవల హైదరాబా ద్ హెచ్.సి.ఏ జట్టుకు ఎంపికైన విద్వాన్ తదితరులకు కూడా నెహ్రూ కప్ స్ఫూ ర్తిదాయకమన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో నెహ్రూ కప్పు ది ఒక పెద్ద రికార్డు అని, ఇన్నాళ్లపాటు ఈ టోర్నమెంట్ జరగటానికి స్థానికుల సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు.

## నెహ్రూ కప్ ను విజయవంతం చేయండి

### ఎస్. కె అజీమ్, నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ..

భద్రాచలం పుణ్యక్షేత్రానికి మరింత శోభను తెచ్చిన నెహ్రు కప్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్కే అజీమ్ కోరారు. నెహ్రూ కప్ స్నేహత్వానికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడటం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి రావడం జరిగిందని వెల్లడించారు. నె హ్రూ కప్ మ్యాచ్ లను చూసేందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు భద్రాచలం తరలిరావాలని కోరారు.

### ఆదివారం నుంచి క్రికెట్ పోటీలు దాట్ల శ్రీనివాసరాజు...

## నెహ్రూ కప్ ప్రధాన కార్యదర్శి

డిసెంబర్ 29 నుంచి జనవరి 5 వరకు ఈ ఏడాది నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నెహ్రు కప్ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు తెలిపారు. ఈనెల 27 నుంచి టోర్నమెంట్ జరగాల్సి ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో 29వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. ఎప్పట్లాగానే నెహ్రూ కప్ నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీకి వన్నె తెచ్చిన టోర్నమెంటు నెహ్రూ కప్ అని వ్యాఖ్యానించారు

### రసవత్తరంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ...

## ఎస్ కే సలీం, నెహ్రూ కప్ కన్వీనర్

నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, సమీప ఛత్తీస్గడ్ నుంచి రాష్ట్రం నుంచి కూడా పేరుందిన క్రికెట్ జట్లు ఈసారి టోర్నమెంట్లో పాల్గొంటున్నాయని నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం తెలిపారు. ఈ ఏడాది 21 టీములకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే మైదానాన్ని సిద్ధం చేశామని తుది ఏర్పాట్లపై నిమగ్నమైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమల్ల సురేష్‌బాబు, విద్యాసాగర్, పూణెం ప్రదీప్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# బాధ్యతలేని ఓనర్ వల్ల లారీ బోల్తా

### నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల బొగ్గు లారీ బోల్తా



**టేకులపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని తడికలపూడి రోడు రాళ్లవాగు మోరిలో బాధ్యతలేని ఓనర్ వల్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల బొగ్గు లారీ బోల్తా పడ్డిది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం టిఎస్22టి0472 నెంబర్ గల బొగ్గు లారీ స్టేషన్ తడికలపూడి నుంచి బొగ్గు లోడు చేసూకోని వస్తున్న క్రమంలో రాళ్లవాగు వద్ద ఎదురుగా వస్తున్న ఖాళీ బండి అనుభవం లేని లారీ డ్రైవర్ ఇరుకు మోరి అని తెలిసి కూడా ఆగకుండా రావడం వల్ల ఎదురుగా వస్తున్న లోడ్ బండి అదుపు చేయలేకా రాళ్లవాగు మూరిలో పడడం జరిగింది. డ్రైవర్ కి స్వల్ప గాయాలు, తలకి గాయంతో పెద్ద ప్రమాదం నుండి బయట పడ్డాడం జరిగింది. అయితే బాధ్యత లేని లారీ ఓనర్ల్ అనుభవం లేని ఇద్దరు లారీ డ్రైవర్లను నియమించుకోవడం వలన లారీ ఓనరు తీర్చుకోలేని నష్టానికి కూరుకు పోయారు. రహదారి గుండా అసమయంలో ప్రజలు ప్రయాణించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే బొగ్గు లారీ బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.

# త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధానికి ఉపాధ్యాయుల ఘన నివాళి



**పాల్వంచ, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి ):**

పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ లోగల త్రివేణి పాఠశాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గణ నివాళి అర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పాఠశాలలోని ఉపాధ్యాయులంతా కలిసి పూలతో అంజలి ఘటించి. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి ర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ మన్మోహన్ పట్ల సంతాపం తెలియజేయగా, ఈ కార్యక్రమంలో కిడ్స్ ఇంచార్జ్ శ్రీమతి జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి



**పాల్వంచ, డిసెంబర్27(ప్రజా జ్యోతి ):**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ నాయక్ ఈరోజు పాల్వంచలో దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన మన్మోహన్ సింగ్ సంతాప జరిగిన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, రాజకీయ దిగ్గజం, ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని, ఆయన ఆధ్వర్యంలో చెప్పట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రపంచం వ్యాప్తంగా దేశానికి పేరు తెచ్చాయని తెలిపారు ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో లాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అర్జునరావు, మాజీ ఎంపీటీసీ గణేష్, యువజన నాయకులు అభి, అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మరణం దిగ్భ్రాంతికరం..వాడే వీరస్వామి



**దమ్మపేట, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి);**

ప్రముఖ ఆర్థికవేత్త,మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు వాడే వీరస్వామి తెలిపారు.దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వీరస్వామి భగవంతుని ప్రార్థించారు.తనదైన శైలి నిర్ణయాలతో దేశ ఆర్థిక అభివృద్ధికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివని,ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని వీరస్వామి మాజీ ప్రధాని సేవలను కొనియాడారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**ఇల్లందు, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:**

దేశ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ మృతికి సిపిఐ ఇల్లందు డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తం చేశారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ ఒక అధ్యాపకుడిగా తన ప్రస్థానం మొదలు పెట్టి దేశం తలఎత్తుకొని నిలిచేలా చేపట్టిన ప్రతి పదవికి వన్నెతెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణం చాలా భాదాకరం తీవ్ర విచారకరమని తెలిపారు. మన్మోహన్ సింగ్ తన జీవితాంతం భారత దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించి భారతదేశం ఈరోజు గర్వించేంత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, ఉడత ఐలయ్య, యండి. నజీర్ అహ్మద్, బాస శ్రీనివాస్,దాసరి రాజారామ్,వెంకటేశ్వర్లు, సుందర్,సంజీవ చారి,నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి,బొల్లి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్

### రెండు పార్టీలను విలీనం సభను జయప్రదం చేయండి

### పివైఎల్ మండలం కార్యదర్శి తోటకూరి సతీష్ పిలుపు నిచ్చారు


**టేకులపల్లి,డిసెంబర్27, ప్రజాజ్యోతి :**



రెండు సిపిఐ ఎంఎల్ ( న్యూడెమోక్రసీ ) పార్టీల విలిగిన సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన భవన్ లో 28వ తేది నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ అనుబంధ సంస్థ పివైఎల్ టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి సతీష్‌కుమార్ తెలుపుతూ ఈ సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలను,నాయకులను,ఎం.ఎల్ పార్టీ అభిమానులను అయన కోరారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఒకటిగా కలిసి ఉండి పోరాటాలను చేయడం వలన ప్రజలకు న్యాయం చేయగలుగుతామని దృఢమైన నమ్మకంతో భావిస్తున్నానాము ఆయన తెలిపారు. ఒక పార్టీని అనేక గ్రూపులుగా విడిపోయి ఎన్ని పోరాటాలు చేసిన తగు ఫలితం దక్కే పరిస్థితి ఉండదు ఆయన తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయతలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాతసేవ,ఆరాధన,ఆరగింపు,నిత్యహోమాలు,నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్నదాతలకు శేషవస్త్రాలు,స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్

**పాల్వంచ,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి ):**



భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి,ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,దేశ 14 వ ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించి,దేశంలో ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించి,ఎన్నో పురస్కారాలు అందుకున్న మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మరణించారు,పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు,మన్మోహన్ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు,ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 10సంవత్సరాలు ప్రధానిగా,1990వ దశకంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ ఇన్ని ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు,100 రోజులు ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం,జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు,ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థిక మంత్రిగా, ప్రణాళికా సంఘం చైర్మన్ గా,ఆర్బీఐ గవర్నర్ గా విశిష్ట సేవలు అందించారన్నారు, ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు, మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని,ఆయన అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయపడాలని కొత్వాల అన్నారు, ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, (ఎల్ డి ఎం )కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్,మెలిగ మహేష్,కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వెంకటేశ్వర్లు,కాల్వ భాస్కర్ రావు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు, సందు ప్రభాకర్,కందుకూరి రాము, చాంద్ పాషా,మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, మధు,గంధం నర్సింహారావు,జాలే కరుణాకర్ రెడ్డి, పులి సత్యనారాయణ,ఉండేటి శాంతివర్ధన్, 1ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, భాషాబోయిన అశోక్, బాషా, మస్నా శ్రీనివాస్, బండి నాగరాజు,గుగులోత్ బాలు, భూక్యా రాములు,జర్పుల లింగ్యానాయక్, కటుకూరి శేఖర్,అజారుద్దీన్, దేవా, గంగపురి శేఖర్,జక్కుల రాము, నగేష్,మరి వెంకన్న, అజిత్, భగ్య,మధు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు

**బూర్గంపహాడ్,డిసెంబర్27 (ప్రజా జ్యోతి ):**



ప్రతి ఒక్కరు భద్రతా నియమాలను పాటించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి నందు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత నియమాల అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని అన్నారు.ప్రమాదం జరిగితే ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం మొత్తం కూడా సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

# నేడే రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభ

**టేకులపల్లి, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :**



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీలుగా 27వ తేదీ శుక్రవారం వరకు కొనసాగాయని నేటి నుండి సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా ఒకే పార్టీగా, నూతన సిద్ధాంతాలను, ఉదయం ఆకాశాన్నికి ఎగిసేటి సూర్యుడి వలె, ఒక నవ శకానికి నాంది పలికే విధంగా అవతరించబోతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ్య, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభ నేడు సుందరయ్య విజ్ఞాన భవన్లో జరుగుతున్న సందర్భంగా ఆ సభను జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా నేడు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ యొక్క సభను ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.రెండు న్యూడెమోక్రసీ పార్టీలు 2013లో నిర్మాణ సమస్యలతో విడిపోయాయని దీనితో ప్రజలకు.ప్రజా ఉద్యమాలకు తీవ్ర నష్టం జరిగిందని కావున తిరిగి రెండు పార్టీలు ఒకే పార్టీకి అవతరించడం ప్రజా ఉద్యమాలకు,ఉపయోగకరమని ప్రజా ఉద్యమం బలపడుతుందని ఆశాభవ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎట్టి నరసింహారావు,గుగులోతు రామచందర్, నర్సింగ్, మంచా పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**చంద్రుగొండ, డిసెంబర్ 27( ప్రజా జ్యోతి ):**





మానసిక ప్రశాంతతకు, శారీరక రుగ్మతలకు యోగ చక్కటి పరిష్కార మార్గమని కొత్తగూడెం హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ శ్రీరామచంద్ర మిషన్ కో– ఆర్డినేటర్ రమాదేవి అన్నారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ యోగ మహోత్సవంలో పాల్గొని యోగా ద్వారా కలిగే ఉపయోగాలను వివరించారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో యోగాసనాలు వేయించారు. ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులు పాటు జరిగే యోగ మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిద్రలేమి షుగర్ గుండె సమస్యలు కోపం బిపి వీటన్నిటిని దూరం చేసుకునే సులువైన మార్గం యోగా ద్వారానే సాధ్యమన్నారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సంకల్ప సిద్ధి ఆత్మవిశ్వాసం ఆత్మధైర్యం మానసిక ప్రశాంతతకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించేందుకు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి,బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వర్లు, ట్రైనర్స్ సత్యనారాయణ ,శివరాణి వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



**జూలూరుపాడు,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 27 28 తేదీల్లో జరుగుతున్న టోకెన్ సమ్మెలో భాగంగా జూలూరుపాడు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చంద్రుగొండ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టి, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామపంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని, గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తూన్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటు వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారని, 2018 సం||లో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం. 51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/-లకు పెంచిందని, వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందని నాయకులు ఆరోపించారు. మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏపనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనులపై వారికి నైపుణ్యం లేక అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని, మండల పరిధిలో చింతల్ తండా గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు భూక్య తరుణ్ ప్రమాదవశాత్తు మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదని, దీంతో కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కు లేక రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడు చొప్పున 36,500 మందిని ఖరారు చేసి ఆన్లైన్లో పేర్లను పొందుపర్చారని, గడిచిన 15 సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీల విస్తీర్ణంతో పాటు గ్రామలలో పారిశుద్ధ్య అవసరాలు పెరగడంతో సుమారుగా 13,500 మందిని అదనంగా నియమించారని, అధనంగా నియమించిన కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో వేతనాలు నిర్ణయించిన దానికంటే తక్కువ చెల్లిస్తున్నారని నాయకుల ఆరోపించారు. పాత కార్మికులు చెల్లిస్తున్న వేతనాలను అదనంగా నియమించిన కార్మికులకు కలిపి పంపిణీ చేస్తున్నారని, ఫలితంగా అతి తక్కువగా వేతనాలు అందుతున్నాయని, 2023 సం||లో ప్రభుత్వ అధికారులు సేకరించిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో 52 వేల మంది పంచాయితీ సిబ్బంది ఉన్నారని లెక్కలలో ప్రకటిస్తూ ప్రతి కార్మికుడికి
రూ.5,00,000/-ల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, కానీ ప్రభుత్వం 36,500 మందికే గ్రాంట్ ఇస్తున్నదని, ప్రస్తుతం పనిచేసే వారందరినీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వేతనాలు చెల్లించక పోవడం సరైనది కాదని అన్నారు. చెల్లిస్తున్నదే అతి తక్కువ వేతనాలని, అవి కూడా 5-6 నెలలుగా చెల్లించకపోవడం వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణ భారమై కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి పంచాయతీ సిబ్బందికి ఏర్పడిందని, బకాయి వేతనాలు చెల్లించాలని జెఏసి ఆందోళనలు చేసిన తర్వాత కార్మికుల బకాయి వేతనాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ పంచాయతీలలో కార్మికులకు అందలేదని, సమస్య పరిష్కారం కాలేదని, కావున పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సేవలను గుర్తించాలని, పంచాయితీ సిబ్బంది నందరినీ పర్మినెంట్ చేయాలని, జీఓ నెం. 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకొని వేతనాల చెల్లింపుకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి నేరుగా కార్మికుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, 2వ పిఆర్సి పరిధిలోకి గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకురావాలని, జివో నెం:60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారిగా చెల్లించాలని పంచాయతీ సిబ్బందినందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రీటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించాలని, ఇన్సురెన్సు, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పంచాయతీ సిబ్బందినందరిని పర్మినేంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడ వేతనాలు చెలించాలని, పంచాయతీల అవసరాల ప్రతిపాధికన కార్మికుల సంఖ్యను పెంచాలని,
కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, చనిపోయిన ఆనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబాల సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు ఎదులాపురం గోపాలరావు, యాస నరేష్, ఎస్.కె చాంద్ పాషా, రాయల సిద్దు, ఈరియా, లాలయ్య, సంజీవరావు, వినోదు, హనుమంతరావు, సుప్రీం, నరసింహారావు, శివ, నాగు, సామెల్, శివ కృష్ణ, పూర్ణయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు

**-ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యం**

**-జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తీసుకువెళ్లడం సరైందికాదు**

**-ఐదు పంచాయతీలను కలపడంతో పాటు కరకట్ట పునఃనిర్మాణం చేపట్టాలి**

**-విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



**భద్రాచలం టౌన్,డిసెంబర్ 27 ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధికి రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా మూడవ మహాసభ తీర్మానం చేసిందని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ఉద్యమించేలా పార్టీ సిద్ధమని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా భద్రాచలం పర్యటనకు వచ్చి చందర్రావు భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యమని, వారివల్ల ఎలాంటి ఉపయోగంలేదన్నారు. ఏడాదికాలంగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా జిల్లా పరిస్థితి తయారైందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తల్లో హడావుడి తప్ప అభివృద్ధి ఏమాత్రం కనిపించలేదని భద్రాద్రి అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లు నత్తనడకన నిర్మాణాలు సాగుతున్నాయని, ఇందిరమ్మ సర్వే అందరికీ అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. స్థానికంగా నీటివనరులను సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాల్సిన పాలకులు ఈ ప్రాంతాన్ని ఎండగట్టి మన నీటిని పక్క జిల్లాలకు తరలించడం సరైందికాదని విమర్శించారు. సీతారామప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు నష్టపోతే ఆ నీళ్లను వేరే జిల్లాకు తరలించి చప్పట్లు కొట్టుకోవడం జిల్లా ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఇక్కడ లభించే సహజవనరులతో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకే దక్కాలని, లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధమని హెచ్చరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నిర్వాసితులవుతున్న స్థానికులకు నష్టపరిహారం అందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపించాలని, రామాలయ అభివృద్ధితో పాటు కరకట్ట ఎత్తు, పొడవు పెంచి రిటర్నింగ్ వాల్ నిర్మించి వరద ముంపు నుంచి పట్టణాన్ని కాపాడాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలు తెలంగాణకు తీసుకువస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలిపేలా అన్ని పక్షాలను కలుపుకుని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకురావాలన్నారు. 400 మంది ప్రతినిధులు పాల్గొన్న జిల్లా మూడవ మహాసభలో కార్యదర్శితో పాటు నూతన కార్యదర్శివర్గం ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శి బాధ్యతలు తనకు అప్పగించడంతో నా బాధ్యత మరింత పెరిగిందన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాల్లో ఏస్థాయికి ఎదిగినా భద్రాచలం బిడ్డగానే గర్విస్తానని, పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి పాల్గొన్నారు.

## కళాకారుడు రవి ప్రసాద్ కు సన్మానం

### అవార్డు అందజేత



**బూర్గంపాడు డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

బూర్గంపాడు మండల కేంద్రంలో గల అంబేద్కర్ కాలనీకి చెందిన కళాకారుడు తోకల రవి ప్రసాద్ ను ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి, సత్కరించి అవార్డును అందజేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఐదు జిల్లాల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను సన్మానించి అవార్డు ప్రకటించారు. మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా తోకల రవి ప్రసాద్ ను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అవార్డు సన్మాన గ్రహీత తోకల రవి ప్రసాద్ మాట్లాడుతూ తనను గుర్తించి సన్మానించి అవార్డు అందజేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. బూర్గంపాడు కళాకారుడు రవి ప్రసాద్ ను సన్మానించి అవార్డు అందజేయడం పట్ల పలువురు అభినందించారు.

## మన్మోహన్ మృతిపట్ల సంతాప దినాలు




**భద్రాచలం, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి తెలంగాణ రాష్ట్ర సీఎస్ శాంతికుమారి ఆదేశాల మేరకు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశాల మేరకు మన్మోహన్ ఆత్మకు శాంతిచేకూరాలని ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ శుక్రవారం నివాళులర్పించి ఏడు రోజుల సంతాప దినాల నేపథ్యంలో జాతీయ పతాకాన్ని అవనతం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ గురువారం రాత్రి 12 గంటల సమయంలో మృతిచెందగా ఏడు రోజులు సంతాప దినాలు పాటించాలని ప్రభుత్వం ఆదేశించడంతో జాతీయ పతాకాన్ని అవనతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది శివానంద్, భిక్ష, భాస్కర్, పవన్, కల్యాణ్, తులసి, సూర్యకాంతం, జయరాజ్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముడిని దర్శించుకున్న బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ

**భద్రాచలం, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ(ఐఏఎస్) ఎన్ విజయలక్ష్మి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి గర్భగుడిలో స్వామివారికి పూజలు చేయగా అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎస్సై రవి సన్మానించిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్



జూలూరుపాడు, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి )

జూలూరుపాడు మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బాధావత్ రవిని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లోని తన కార్యాలయంలో శుక్రవారం జూలూరుపాడు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లాకావత్ లచ్చు నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన. మండల వ్యాప్తంగా శాంతి భద్రతలను పరిరక్షించాలని. నాటు సారా గుట్కాలు పేకాటరాయులపై ఉప్పల మోపాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు లాకావత్ బాల్య తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

### గొప్ప ఆర్థిక సంస్కర్తను జాతి కోల్పోయింది

### కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు



ములకలపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని, గొప్ప ఆర్థిక సంస్కర్తను జాతి కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరవలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెడిశెట్టి సూరయ్య, ఖాదర్ బాబా, శనగపాటి రవి, అశ్వారావుపేట నియోజకవర్గ యువజన కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, ఆనంతుల సత్యనారాయణ, మాజీ సర్పంచులు సున్నం సుధాకర్, శ్రీనివాసరావు, యువజన నాయకులు కొత్తూరి మనోజ్, పాలకుర్తి ప్రదీప్, బొబ్బిలి సందీప్, పాలకుర్తి వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

అశ్వారావు పేట, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ అన్నారు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం ఎంతో బాధాకరమని దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందన్నారు. మన్మోహన్ తమ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టి సమర్థవంతంగా నిర్వర్తించారన్నారు. దూర దృష్టితో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని, ఉపాధి హామీ, ఆధార్, సమాచార హక్కు, విద్యా హక్కు, వంటి చట్టాలను తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు ,చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు, కానూరి మోహన్ రావు, వేముల ప్రతాప్, నండ్రు రమేష్, దండా బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# గంధం ర్యాలీలో పాల్గొన్న - బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

### ఘనంగా బేతంపూడి దర్గా ఉర్సు వేడుకలు





టేకులపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:

పురాతన కాలం నుంచి ఎంతో ప్రసిద్ధిన బేతంపూడి హజరత్ సయ్యద్ జమలుద్దీన్ బీహర్ బాబా ఉర్సు షరీఫ్ ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం బేతంపూడి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రతి సంవత్సరంలాగే గంధం కొత్తగూడెం మాలిక్ పాన్ షాప్ సూపర్ బజార్ నుంచి సాయంత్రం ర్యాలీగా బేతంపూడికి ప్రారంభమైన గందం ర్యాలీ కొత్తగూడెం పట్టణం మీదుగా టేకులపల్లి నుంచి బేతంపూడి స్టేజి మీదుగా బేతంపూడి దర్గాలో గంధాన్ని సమర్పించడంతో ఉర్సు వేడుకలు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలునాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంపూడి దర్గా ఉర్సు ఉత్సవాలు కులమతలకు అతీతంగా ప్రతి సంవత్సరం నిర్వహించు ఉత్సవాలలో బాబా దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచేకాక రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## టోకెన్ సమ్మె లో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులు



టేకులపల్లి, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి :

టేకులపల్లి మండల కేంద్రంలో టోకెన్ సమ్మె లో గ్రామపంచాయతీ జేఏసీ పిలుపులో భాగంగా టోకెన్ సమ్మె గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం టోకెన్ సమ్మెలో పాల్గొన్న కార్మికులు శుక్రవారం టేకులపల్లి సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు ఈసం మహేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా శనివారం నిర్వహించే టోకెన్ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని కానీ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఇంకా తదితర డిమాండ్లతో జరుగుతున్న టోకెన్ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో నిరవధిక సమ్మెకు రాష్ట్ర జేఏసీ నిర్ణయం చేయబోతుందని వారు అన్నారు కావున గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ గ్రామాలను పరిశుభ్రపరుస్తూ చాలి చాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారని అన్నారు .టోకెన్ సమ్మెకు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు నాయకులు అన్నాజీ, నాను, జినకా ప్రసాద్, నాగేశ్వరరావు, బాబు, ప్రశాంత్, నాగేందర్ చారి ,లక్ష్మయ్య, అశోక్, పాష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి. మధు సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపు



ములకలపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట 27, 28 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగు గ్రామ పంచాయితీ కార్మికుల టోకెన్ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు విష జ్వరాల విష రోగాల బారిన పడకుండా అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేసీ, కార్మికులందరికీ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను విడుదల చేయాలన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచే వరకు రాబోయే రోజుల్లో కార్మికులు విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్ కే జబ్బార్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, జేఏసీ నాయకులు వరకా రుక్మధరావు, గద్దలు మహేష్, బైటి అశోక్, రామకృష్ణ, గుగులోతు శంకర్, బోమ్మగాని శంకర్, కుంజా రాజు, కొల్లూరి వీరస్వామి, రమేష్, వగ్గేల దారయ్య, పోక్కిలి నరేష్, వెలకం రాఘవులు, మేకల రమేష్, సత్యనారాయణ, పోట్టి, చాప వెంకటేష్, కారం రాజ్ కుమార్, ముత్తమ్మ, కన్నమ్మ, కారు మంచి ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

ములకలపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు నెలకు 2500 రూపాయిలు ఇస్తామని చెప్పిన వెంటనే అమలు చేసి ప్రతి పేద కుటుంబ లోని మహిళలందరికి పథకం వర్తింపజేయాలని అన్నారు. అమలు విషయంలో ప్రజలకు పలు అనుమానాలు వన్నాయని ఈ పథకం అమలు జరిపే విధి, విధానాలు తెలియపరచాలని డిమాండ్ చేశారు, కనీస వేతనా చట్టాన్ని అమలు చేయాలని,.కార్మిక హక్కులు చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకాన్ని వెంటనే అమ లు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు పురుగుమందులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, నిమ్మల మధు, కీసరి వెంకట్రావు, లక్ష్మీ నరసయ్య, అమల, తిరుపతమ్మ, వర్షా శ్రీరాములు, గుగులోతు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి):**




కొత్తగూడెం ఏరియాలో ఉన్న జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎం.కనకమ్మసి.ఎం.పి.ఎఫ్కమిషనర్ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏ ఐటిర యూ సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అదికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజర య్యారు. తొలుత ఎం. కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్పగుచ్చంతో స్వాగతించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్ లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేత నైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎంపిఎఫ్ కార్యాలయంలో సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన, పరిష్కార మార్గాలు తెలుస్తాయని చెప్పారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశపెట్టిన సి-కేర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తున్నప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్, పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి యొక్క బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను ,సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించారు. కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చడం జరిగినదని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు. ఎవరైనా మార్చుకొనివారు ఉంటేవారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సీఎంపిఎఫ్ క్లైమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపేముందు వారి వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అన్నారు. ఫార్మర్ ఆర్ సర్వ్వర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచాలని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్ ,సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు, సంబంధిత సిబ్బందితో చర్చించారు. ఈకార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి చిరంజీవి, సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, మేనేజర్లు శ్యాంప్రసాద్, ఏం రామ చంద్ర మురళి, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే. దేవదాస్, విజయ సందీప్, జి.సంఘమిత్ర, ఖలీల్, సిహెచ్ మౌనిక, ఆఫీసు సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి. వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్ , డిపార్ట్మెంట్ సంభందిత క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన ఐఎన్ టియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

మాజీప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ (92) మరణం పట్ల ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. సెక్రటరీ జనరల్ ఆదేశానుసారం మైన్స్, ఓపెన్ కాస్ట్, సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో నివాళులర్పించాలని ఆదేశం ఇవ్వడం తో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో, రుద్రంపూర్ ప్రగతివనం ఆవరణలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, గోపు కుమారస్వామి, డి. శంకర్ బాబు, సిహెచ్.సాగర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, పోశం శ్రీనివాస్, ఎం. కొమురయ్య , నాయకులు శ్రీమన్నారాయ ణ, బి. గోపాల్, లెనిన్ బాబు, గజ్జి శ్రీనివాస్, మంగ రమేష్, క్రాంతి కుమార్, డి శ్రీనివాస్, కే కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, టి రమేష్, సీతారాం, సిహెచ్ నరేష్, దాసరి రవీందర్, మహమూద్, రెడ్డి బ్రదర్స్, రెహమాన్, పాల్గొన్నారు.

## విప్లవకారుల ఐక్యతే లక్ష్యంగా...

### దృఢ సంకల్పంతో రెండు పార్టీలు ఒకే పార్టీగా ఆవిర్భవిస్తున్నాయి.

**టేకులపల్లి, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:**

ఏప్రిల్ 22, 1969లో భారత విప్లవ అరుణతార సీపీఐ (ఎం-ఎల్) ఆవిర్భవించింది. భారత విప్లవోద్యమం ప్రారంభం నుంచి రెండు పాయలుగా విభజనకు గురైంది. మొదటి పాయకు చారు మజుందార్, సత్యనారాయణ సింగ్ నాయకత్వం వహిస్తే, రెండవ పాయకు దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్రపుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి నాయకత్వం వహించారు. ఈ రెండు పాయలు అనేక విభజనలకు గురయ్యాయి. కొన్ని తెరమరగయ్యాయి. మరికొన్ని ఉనికి కాపాడుకునే స్థితిలో ఉన్నాయి. రెండు పాయల్లోని సత్య నారాయణ సింగ్, చంద్ర పుల్లారెడ్డి 1975లో ఒకే పార్టీగా ఏర్పడ్డారు. దీని కొనసాగింపే నేటి సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ. ఈ పార్టీలో కూడా వివిధ కాలాల్లో, వివిధ ప్రాంతాల్లో, వివిధ సెక్షన్లు చీలికలను సృష్టించాయి. ఈ చీలికలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీని ప్రభావితం చేయలేకపోయాయి. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ 14 రాష్ట్రాలకు విస్తరించి విప్లవోద్యమాన్ని కొనసాగిస్తున్నది. ప్రజలను చైతన్యపరుస్తూ ప్రజాయుద్ధ పంథాకి చేరువ కావాలని ప్రకటించుకున్నది. మార్క్సిజం- లెనినిజం- మావో ఆలోచనా విధానం సిద్ధాంత ప్రాతిపదికగా, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని, దృఢ సంకల్పంతో సమరశీల పోరాటాలను అభివృద్ధిపరుస్తోంది. నేడు ఆర్ఎస్ఎస్ అండతో బీజేపీ ప్రభుత్వం -ప్రజలను చీల్చే చర్యలకు, ఈతిబాధలకు గురిచేస్తున్నది. వారి హక్కులపై అణచి వేతను కొనసాగిస్తోంది. కార్పొరేట్లకు చేయూతనిస్తూ, దేశంలో ఫాసిస్టు విధానాలను నెలకొల్పుతున్నది. ఈ చర్యలకు వ్యతిరేకంగా అన్నిశక్తులు సంఘటితమై పోరాడాలి. చీలికలను నివారించి, ఐక్యతను సాధించాలి. దీనిలో భాగంగానే దేశంలో పలు విప్లవ సంస్థలతో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ చర్చిస్తున్నది. ఐక్యతకు వీలుకాని విప్లవ సంస్థలతో ఐక్య సంఘటన, ఐక్య కార్యాచరణను కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ పేరిట కొనసాగుతున్న రెండు విప్లవ పార్టీలు, చర్చల అనంతరం 2024 ఏప్రిల్లో జరిగిన సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ మహాసభల డాక్యుమెంట్ల ప్రాతిపదికగా విలీన మవుతున్నాయి. రేపు హైదరాబాద్ బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే సభలో ఈ రెండు పార్టీలు ఒకే పార్టీగా ఆవిర్భవిస్తున్నాయి.

## కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మె

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 27 ప్రజాజ్యోతి:**




భద్రాచలం ఐటీడీఏ వద్ద గత 8 రోజులుగా సమస్యలు పరిష్కరించాలని ఆశ్రమ పాఠశాలలకు చెందిన కాంట్రాక్టు ఉపాధ్యాయులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధ్యక్షులు బి.సక్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్ల ఆధ్వర్యంలో శుక్రవారం 8వ రోజు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, హైకోర్టు ఇచ్చిన మినిమం టైమ్స్ అమలుచేయాలని, 61 ఏళ్ల ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళలకు ప్రసూతి సెలవులు కల్పించాలని, ఉద్యోగి మరణించినా, పదవీవిరమణ చేసినా రూ.30 లక్షలు ఎక్స్ప్రెషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణ, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్, గిరిజన ఆదివాసీల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసం రామకృష్ణ, జేఏసీ నాయకులు హరి, తుడుందెబ్బ విద్యార్థి నాయకులు ప్రకాష్, బోర్ బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శోభనా నాయక్, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు ముక్తి, రాజు, కోటీలు మద్దతు పలకగా సమ్మెలో ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

### -సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 27 ప్రజాజ్యోతి:**



గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పనికి తగిన వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఎదుట రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా తొలిరోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం 18వేలు ఇవ్వాలని, కార్మికులకు రక్షణ కల్పించాలని ఆనాడు సమ్మె చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ మేం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చాక కార్మికులను విస్మరించిందన్నారు. ప్రభుత్వ మోసపూరిత వైఖరి నిరసిస్తూ రెండు రోజుల సమ్మె చేయాల్సి వస్తుందని, డిమాండ్లు పరిష్కరించకపోతే భవిష్యత్లో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి. నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంబాజీరత్నం, పంచాయతీ కార్మికులు మనోజ్ రెడ్డి, పెదబాబు, శ్రీను, భాను, విజయ, సుశీల, రమ్మ, కృష్ణ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.